న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై శిక్షణ

రాజమహేంద్రవరం : మధ్యవర్తిత్వం, రాజీ మార్గం కమిటీ(ఎంసిపిసి), రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగనుంది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత మాట్లాడారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం వృథా కాదన్నారు. త్వరగా ప్రయోజనం చేకూరుతుందని, ఖర్చులు ఉండవని, కేసులను సామరస్యంగా పరిష్కరించు కోవచ్చని తెలిపారు. పొటెన్షియల్ ట్రైనర్లు గీతాదేవి, బెంగుళూరుకు చెందిన బి.శ్రీకుమార్, చెన్నయ్‌కు చెందిన సీనియర్ ట్రైనర్ ఆర్.విజయకమల శిక్షణ ఇస్తారన్నారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ ఎ.గాయత్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్‌బాబు, న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భూసారం తెలిసేదెలా..?

- మట్టి పరీక్షలను విస్మరించిన ప్రభుత్వం
- పంటలకు పోషకాలు అందక అవస్థలు
- ప్రయోజనాలకు దూరమవుతున్న రైతులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో పది లక్షల హెక్టార్లలో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. గతంలో భూసార పరీక్షలకు అత్యధిక ప్రాధాన్యం లభించడంతో రైతులు భూమిలో ఏ పోషకాలు ఎంత ఉన్నదీ తెలుసుకొని ఎరువులు వాడేవారు. నేలలో పోషకాల లభ్యత తెలుసుకొనేందుకు భూసార పరీక్షలు నిర్వహించాలి. వాటి ఆధారంగా ఎరువులు, రసాయనాలను ఎలా వాడాలో అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతులు వాపోతున్నారు. సాధారణంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నమూనాలను సేకరించి భూ సారాన్ని పరీక్షిస్తారు.ఇలా పొలాల్లో ఏడాదికి ఒకసారైనా మట్టి పరీక్షలు నిర్వహించి భూమికి అవసరమైన పోషకాలు అందిస్తే అధిక దిగుబడులు సాధించడానికి అవకాశముంటుంది. 2019లో ఉమ్మడి జిల్లాలో 62 గ్రామాల్లో 22,368 నమూనాలను సేకరించారు. ఆ తర్వాత సంవత్సరం నుంచి వ్యవసాయ శాఖ మట్టి పరీక్షలకు మంగళం పాడింది. రైతులు ఆర్బికేలకు నమూనాలను తీసుకెళ్తేనే పరీక్షలు చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఏటా సుమారు 6 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న తదితర వ్యవసాయ పంటలు, 4.25లక్షల ఎకరాల్లో కొబ్బరి, జీడిమామిడి, ఆయిల్ పామ్, మామిడి, అరటి, కర్రపెండలం, కాయగూరలు, పూలు, పసుపు, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. విత్తనాల కొనుగోలు నుంచి పంట చేతికొచ్చే వరకూ అన్నదాతలు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో భూమికి పోషకాలు అందించే విధంగా వ్యవసాయ శాఖ సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

కొంత కాలంగా ఆపేశారు

మూడేళ్లుగా వ్యవసాయ శాఖ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించడం లేదు.దాంతో భూమిలో ఎంత స్థాయిలో పోషక విలువలు ఉన్నాయో తెలుసుకోవడం కష్టంగా ఉంది. విపరీతంగా పురుగుల మందులను వాడాల్సి వస్తుంది.ఆర్బికేల్లో చేస్తున్నామని చెబుతున్నారు. అక్కడకి వెళుతుంటే సిబ్బందికి సరైన అవగాహన లేనట్లుగా కనిపిస్తుంది.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పూర్తిస్థాయిలో పరీక్షలు జరిగేలా చూడాలి.

- కె.రామారావు, కొవ్వూరు మండలం

భూసార పరీక్షలకు మట్టిని సేకరిస్తున్న సిబ్బంది(ఫైల్)

కానరాని పరీక్షలు

భూసార పరీక్షలతో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు తూతూమంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకొన్నారనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి అధికారులు రైతుల పొలాల వద్దకు వెళ్లి మట్టి నమూనాలను సేకరించాల్సి ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల పాటు పరీక్షలు మరిచారు.ఇప్పుడు ఆర్బికేల ద్వారా నిర్వహిస్తున్నామని చెబుతున్నా అరకొరగానే సాగుతున్నాయి.రైతులకు అవసరం ఉండి నమూనాలను తీసుకెళ్తేనే పరీక్షలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. అవి కూడా కొన్ని చోట్ల మాత్రమే నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షలకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నా సిబ్బందికి సరైన శిక్షణ ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు పరీక్షలకు కావాల్సిన రసాయనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచలేదు.దాంతో రైతులు ఆర్బికేలకు వెళుతున్నా నిరాశ తప్పడం లేదు.

భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాం...

ప్రతి సంవత్సరము వేసవిలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాము భూసార పరీక్షలతో భూమిలోని పోషక విలువల పరిమాణంతో పాటు ఎరువులు ఎంత మోతాదులో వినియోగించాలో తెలుస్తుంది.గత కొంతకాలంగా ఆర్బికేల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నాం.రైతులు మట్టి నమూనాలను తీసుకొస్తే వాటిని అక్కడే పరీక్షించి వివరాలు వెల్లడిస్తాం. ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ అందుబాటులోకి రావడంతో భూసార పరీక్షల సేవలు మరింత విస్తృతం కానున్నాయి

- ఎస్ మాధవరావు,అగ్రికల్చర్ జెడి, తూర్పుగోదావరి

పెరుగుతున్న పెట్టుబడులు

భూముల మట్టి తత్వాన్ని బట్టి ఎరువులను ఎంపిక చేసుకుని, వ్యవసాయ నిపుణుల సలహాల మేరకు రసాయనాలను వాడితే రైతులకు మేలు జరుగుతుంది. అయితే ఆ పరిస్థితి క్షేత్రస్థాయిలో లేదు.దీంతో ఎంత ఎక్కువగా రసాయనాలు వాడితే దిగుబడి అంత గణనీయంగా వస్తుందన్న అపోహలతో పలువురు రైతులు పరిమితికి మించి ఎరువులు, రసాయనాలు వాడుతున్నారు.విత్తనం నాటిననాటి నుంచి దిగుబడి వచ్చే వరకు వివిధ దశల్లో అధిక ఎరువులు,పురుగుల మందులను వినియోగిస్తున్నారు.దాంతో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోతుండగా దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి.

కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకిస్తున్న రైతులు, వ్యవసాయ అధికారులు

రూ.19.72 కోట్ల పిఎం కిసాన్ నిధుల జమ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో 98,612 మంది రైతులకు 17వ విడత పిఎం కిసాన్ పథకంలో భాగంగా రూ.19.72 కోట్ల నిధులు జమయ్యాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కిసాన్ సమ్మేళన్‌లో ప్రధాన మంత్రి మోడీ ఈ నిధులను విడుదల చేశారన్నారు. రాజానగరం మండలం కలవచెర్ల (కృషి విజ్ఞాన కేంద్రం) భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 98,612 మంది లబ్ధిదార రైతులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున రూ.19,72,24,000 వేలు జమ చేశారన్నారు. రైతుల్లో ఈ పథకం గురించి అవగాహన కల్పించడం, పెట్టుబడి సహాయం కింద ఒనగూరే ప్రయోజనంపై ప్రభుత్వ ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. రాజానగరం మండలం కలవచేర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (ప్యాక్స్) భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు రైతులతో కలిసి వీక్షించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 107 ప్యాక్స్ లలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనపర్తి మండలంలో 4,183 మంది రైతులు రూ.83.66లక్షలు, బిక్కవోలులో 5,572 మందికి రూ.1.11 కోట్లు, రంగంపేటలో 6,370 మందికి 1.27 కోట్లు, రాజమండ్రి రూరల్‌లో 1,896 మందికి రూ.37.92 లక్షలు, కడియంలో 5,234 మందికి రూ.1.68 కోట్లు, రాజానగరంలో 8,472 మందికి రూ.1.69 కోట్లు, కోరుకొండలో 6,300 మందికి రూ.1.26 కోట్లు, సీతానగరంలో 5,049 మందికి రూ.1.98 కోట్లు, గోకవరం మండలంలో 7,011 మందికి రూ.1.40 కోట్లు, దేవరపల్లిలో 6,250 మందికి రూ.1.25 కోట్లు, గోపాలపురంలో 5,273 మందికి రూ.1.05 కోట్లు, నల్లజర్లలో 6,761 మందికి రూ.1.35 కోట్లు, కొవ్వూరులో 5,297 మందికి రూ.1.05 కోట్లు, చాగల్లులో 5,163 మందికి రూ.1.03 కోట్లు, తాళ్లపూడిలో 4,116 మందికి రూ.82.32 లక్షలు, ఉండ్రాజవరం వరంలో 5,077 మందికి రూ.1.01 కోట్లు, నిడదవోలులో 5,241 మందికి రూ.1.04 కోట్లు, పెరవలిలో 5,347 మందికి రూ.1.06 కోట్లు జమ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ప్రిన్సిపాల్ సైంసిట్ట్ డాక్టర్ నాయుడు, ఎడిఎ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి శాంత, స్థానిక నాయకులు మోడీ సత్తి బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ముప్పిడిని కలిసిన గ్రంథాలయాల శాఖ అధికారులు

ప్రజాశక్తి - చాగల్లు

కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావును మంగళవారం కొవ్వూరు మాజీ ఎఎంసి చైర్మన్ ఆళ్ల హరిచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గద్దె శ్రీనివాసరావు, కొవ్వూరు నియోజకవర్గం పరిధిలో గల శాఖా గ్రంథాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఎల్ఎకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారని గ్రంథాలయ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

అన్న క్యాంటీన్ల ప్రారంభానికి సిద్ధం కావాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘాల ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ల పునర్ వ్యవస్థీకరణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆమె ఛాంబర్ నుంచి మున్సిపల్ కమిషనర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. గతంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను తిరిగి పునర్ వ్యవస్థీకరణ కోసం అవసరమైన చర్యలు, మౌలిక వసతులు కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. ఆ మేరకు క్షేత్ర స్థాయిలో ఆయా అన్న క్యాంటీన్ల యదార్థ స్థితి, అందుకు అనుగుణంగా చేపట్టాల్సిన పనులపై నివేదికను రాష్ట్ర మునిసిపల్ పరిపాలన శాఖ అందించాలన్నారు. రాజమహేంద్రవరంలో 3, నిడదవోలు, కొవ్వూరులో ఒక్కొక్కటి చొప్పున అన్న క్యాంటీన్లు గతంలో నిర్వహించినట్లు కమిషనర్లు తెలిపారు. ఆయా అన్న క్యాంటీన్లు పునర్ వ్యవస్థీకరణ కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్ఎంసి మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, కొవ్వూరు కమిషనర్ల కె.డానియేలోసఫ్, నిడదవోలు కమిషనర్ టి.రామ్‌గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే అసమానతలు దూరం

ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యతోనే సామాజిక, ఆర్థిక అసమాతలు తొలగుతాయని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక దానవాయిపేట ఎస్‌కెవిటి స్కూల్ ఆవరణలో నిర్వహించిన 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాడు-నేడు పేర నాణ్యత లేని పనులను గత ప్రభుత్వం చేసిందన్నారు. బైజూస్ అనే దివాళా తీసిన వ్యవస్థతో టై అప్ చేసుకున్నారని వాపోయారు. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కూడా బైజూస్‌కి సమన్లు పంపి, వాళ్ల క్రెడిబిలిటీని ప్రశ్నించిందని గుర్తు చేశారు. విద్యాకానుక పేర రూ.120 కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. కనీసం ఒక డిఎస్‌సి కూడా గత ప్రభుత్వం ప్రకటించలేదన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించిందని చెప్పారు. అందులో భాగంగానే సిఎం చంద్రబాబు మొదటి సంతకం డిఎస్‌సిపై చేశారన్నారు. బిసి, ఎస్‌సి హాస్టల్స్‌కి ఎక్కడా నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బొల్లినేని సహకారంలో కిమ్స్ హాస్పిటల్స్ పక్షాన హాస్టల్స్‌లో టాయిలెట్స్ నిర్మాణం చేయిస్తున్నామన్నారు. తల్లిదండ్రుల్లో చైతన్యం తెచ్చి పిల్లలను స్కూల్స్‌కి పంపేలా చూడాలని సిబ్బందికి సూచించారు. మహిళా విద్యను విస్తృతంగా ప్రోత్సహించడానికి అవగాహన పెంచాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై రాబోయే రోజుల్లో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడియం : ఆంధ్రప్రదేశ్ సర్వ శిక్ష ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని కడియంలో మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్‌ఎం టి.సత్యనారాయణ ప్రారంభించారు. ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. 'బడికి పోదాం - భవితను మార్చుకుందాం' 'ఆడ మగ తేడా వద్దు- చదివే అందరికీ ముద్దు' బడిలోనే- రక్షణ, బడిలోనే భవిష్యత్తు అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సువర్ణవేణి, గిరిజ, వీరబాబు పాల్గొన్నారు.

గోపాలపురం : జిల్లా పరిషత్ ఉన్నతా పాఠశాలలో 'నేడు బడికి పోతా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు, హెచ్‌ఎం సోమశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వమించారు. ఎంఇఒలు మాట్లాడుతూ ఏళ్లలోపు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీడీలు భూదేవి, కామేశ్వరి, రాజేష్ బాబు, సిఆర్‌పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అంధురాలు ఎర్రాల సాయిమహితను ఆరో తరగతిలో చేర్పించారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

పచ్చదనం పెంచేందుకు చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగు అధికారులను కమిషనరు కె.దినేష్‌కుమార్ ఆదేశించారు. మంగళశారం ఆయన నగరంలో పర్యటించారు. ప్రధాన రోడ్లలో డివైడర్ల అన్నింటిలోను మొక్కలు నాటామని, వాటన్నింటినీ పరిరక్షించాలన్నారు. డ్రెయిన్లలో పూడికతీత పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. తీసిన సిల్టును వెంట వెంటనే తరలించడానికి తగిన ఏర్పాటు చేయాలని పారిశుధ్య విభాగ అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.వినూత్న, ఎడిహెచ్‌కె.స్వాతి, శానిటరీ, ఇంజనీరింగు సిబ్బంది ఉన్నారు.

వాటరింగ్ పనులను పరిశీలస్తున్న కమిసనర్ దినేష్‌కుమార్



కార్టూ'నిజం'

మొక్కల పెంపకంపై ఖైదీలకు శిక్షణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉద్యానవన శాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఖైదీలకు పర్యవేక్షణాధికారి శ్రీరామ రాహుల్ ఆధ్వర్యంలో వివిధ రకాల పండ్ల మొక్కలు, క్రోటన్స్, పూలమొక్కల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. 18 నుంచి 30 వరకూ మొదటి విడత శిక్షణ ఇస్తున్నామన్నారు. కె.స్వాతి, అసిస్టెంట్ డైరెక్టర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మొక్కలను అభివృద్ధి చేయడం, తద్వారా ఉపాధి పొందడంపై శిక్షణ పొందొచ్చన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యానవన శాఖ ఉద్యోగి బాలు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిం టెండెంట్ ఎం.రాజకుమార్, జైలర్లు ఆర్.శ్రీనివాసులు, కె.దుర్గారమేష్, కెవి.రామారావు, సిహెచ్.రమేష్, డిప్యూటీ జైలర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాత రమణకు సత్కారం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు కంసాలిపాలెం గ్రామానికి చెందిన రక్త దాత సరిపల్లి రమణను మంగళవారం ఉమెన్స్ కళాశాల ఆవరణలో యోగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రమణ మొబైల్ మీల్స్ పేర ప్రతి రోజూ సుమారు 250 మంది అనాథలకు, వృద్ధులకు భోజనం అందిస్తున్నారు. 96 సార్లు రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సానెపు వెంకట సుబ్బారావు, డాక్టర్ హేమలత, కాళ్ల రాంబాబు, ఆదివిష్ణు, రమణమ్మ, సురేష్, చంద్రకళ, పేరాబత్తుల శ్రీనివాస్, నారిన గంగాకుమారి, చెరుకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిఎం కిసాన్‌లో ఏడాదికి రూ.6వేలు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

పిఎం కిసాన్ పథకంలో భాగంగా రైతులకు ఏడాదికి రూ.6వేలను ప్రభుత్వం అందిస్తుందని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కొవ్వూరులో ఆయన మీడియాతో మాడారు. రూ.2వేల చొప్పున మూడు విడతల్లో ఈ మొత్తం రైతుల ఖాతాలకు జమవుతుందన్నారు. మొదటి విడతలో భాగంగా మంగళవారం కొవ్వూరు నియోజకవర్గానికి రూ.4,25,46,00 మంజూరయ్యాయని తెలిపారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఎడిఎ చంద్రశేఖర్, నాయకులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, ఎస్.చిన్ని, కాకర్ల నారాయణ, బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతులను కలిసిన ఎంపిపి సుంకర శ్రీవల్లి

ప్రజాశక్తి-గోకవరం

జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను ఎంపిపి సుంకర శ్రీవల్లి, సుంకర వీరబాబు దంపతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడారు. మండలాన్ని అభివృద్ధి పథంలో కలిసి నడిపిద్దామన్నారు. వారి వెంట ఎంపిటిసి సభ్యులు రాంప్రసాద్ ఉన్నారు. అలాగే ండలంలోని అంగన్‌వాడీలు మంగళవారం జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన్ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, కార్యకర్తలు, సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు.

గోకవరం హన్నా విద్య సంస్థల అధినేత డాక్టర్ బి.సువర్ణకుమార్, టిడిపి నాయకులు రాయవరపు శ్రీనివాసరావు జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గత ప్రభుత్వ హయాంలో డిఎడ్ కళాశాలలను పూర్తిగా మూసేశారన్నారు. ఫలితంగా ఎందరో అధ్యాపకులు రోడ్డున పడ్డారని, తిరిగి కాలేజీలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎను ఆయన కోరారు. దీనికి ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించారని సువర్ణ కుమార్ తెలిపారు.

ఎంఎల్ఎ జ్యోతులకు బొకే ఇస్తున్న ఎంపిపి దంపతులు

పామాయిల్ సాగుపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - గోపాలపురం

జిల్లాలో పామాయిల్ సాగుకు అనువైన ప్రాంతాలు అందుబాటులో ఉన్నాయని, దీనిపై రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. మంగళవారం దూబచర్ల, నల్లజర్ల మండలాల్లో 3 ఎఫ్ అక్షయ ఎరువుల కేంద్రం, ఆయిల్ పామ్ నర్సరీని, పామాయిల్ తోటలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా ద్వారా ఆయిల్ పామ్ తోటల పెంపకం కోసం అవసరమైన ఆర్థిక చేయూత ఇస్తున్నాయన్నారు. రాబోయే కాలంలో మరింత ప్రోత్సాహం అందించేందుకు జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 25వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ తోటలు వేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం, నిడదవోలు, చాగల్లు, రాజానగరం, రంగంపేట, కోరుకొండ, సీతానగరం, గోకవరం మండలాలు పామాయిల్ సాగుకు అనుకూలంగా ఉన్నాయన్నారు. మిరియాలు, పిప్పళ్లు, అనాస, దాల్చినచెక్క, కోకో, జాజి కాయ వంటివి అంతరపంటగా వేసుకోవచ్చన్నారు. 3 ఎఫ్ కంపెనీ జనరల్ మేనేజర్ విజయప్రసాద్ పెట్టుబడి, యాంత్రీకరణ, ఎరువుల వినియోగం, రాబడి తదితర అంశాలను వివరించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా ఉద్యాన అధికారి సుజాత కుమారి, ఉద్యాన అధికారులు, సర్పంచ్ నందమూరి శారద దేవి ఉన్నారు.

పామాయిల్ గెలలను పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత

ఎంపీ పురంధేశ్వరిని కలిసిన కూటమి నాయకులు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలానికి చెందిన ఎన్‌డిఎ కూటమి నాయకులు రాజమహేంద్రవరం ఎంపీ పురంధేశ్వరిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలనలో ప్రజల ఎదుర్కొన్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీని కలిసిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు మైగాపుల సంపతి, కొవ్వూరు నియోజకవర్గం రైతు సంఘం నాయకులు కొటారు వెంకట్రావు, డి.నాగు, జి మణికంఠ, ఎస్.మహేష్, రామకృష్ణ, తాతారావు తదితరులు ఉన్నారు.

ఎంపీ పురంధేశ్వరితో కూటమి నాయకులు

నేరాలు ఘోరాలు

రూ.6 లక్షల సొత్తు చోరీ

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం కొత్త కాలనీలోని జరిగిన వరుస చోరీల్లో 6లక్షల విలువ చేసే సొత్తు, నగదు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని వైఎస్ఆర్ కూడలి సమీపంలో ఉన్న కె.కీర్తన ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లింది. రాత్రి సమయంలో దుండగులు తలుపులు బద్దలుకొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువాలో 60 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.26 వేలు నగదు చోరీ చేశారు. అలాగే కె.రఘువంశరెడ్డి కుటుంబ గ్రామాంతరం వెళ్లారు. మంగళవారం ఉదయం పక్కింటివారు చూసే సరికి తాళాలు బద్దలుకొట్టి, తలుపులు తెరచి ఉన్నాయి. వెంటనే వారు యజమానులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన వచ్చిన వారు ఇంటిని పరిశీలంచగా బీరువలో 4 కాసులు బంగారు నగలు, రూ. 50 వేల నగదు, వెండి పూజా సామగ్రి చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలు అపహరించుకుపోయినట్లు గుర్తించి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

నగదు, నగలు చోరీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పాలంగిలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి నగదు, నగలును అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాలంగి ఎన్‌టిఆర్ విగ్రహం ఎదుట ఇంట్లో కొమ్మర విజయకుమార్, ఆశానిలిమలు ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. విజయ్‌కుమార్ పనిపై హైదరాబాద్ వెళ్లాడు. నీలిమ ఇంటికి తాళాలు వేసి చిలకపాడులో పుట్టింటికి వెళ్లింది. మంగళవారం తెల్లవారు జామున తలుపులు తెరిచి ఉండటాన్ని స్థానికులు చూసి వారికి సమాచారం ఇచ్చారు. ఆమె హుటాహుటిన ఇంటికి చేరుకుని పరిశీలించగా రూ.60 వేల నగదు, 14.5 గ్రాముల బంగారు నగలు, 20 తులాల వెండి పట్టీలు అపహరణకు గురైనట్లు గుర్తించింది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రూరల్ ఎంఎల్ఎ నానాజీ

కలెక్టర్ జె.నివాస్‌ను కలిసిన రూరల్ ఎంఎల్ఎ నానాజీ

ప్రజాశక్తి-కరప

కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా ఎన్నికైన కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జె.నివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నానాజీ జిల్లా కలెక్టర్ జె.నివాస్‌ను దుశాలువాతో సత్కరించారు. అనంతరం కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివద్ధికి కషి చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

20న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-తాళ్లరేవు

తాళ్లరేవులో క్రీమ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరక్టర్ దొమ్మేటి వసంతరావు, సంస్థ ప్రతినిధి, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్ తెలిపారు. పిఠాపురం సిఎంసి కంటి ఆసుపత్రి సౌజన్యంతో తాళ్లరేవు హైస్కూల్ పక్కన ఉన్న బాప్టిస్ట్ చర్చిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఈ శిబిరం నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు అందజేస్తామని వెల్లడించారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోతలకు నిరసనగా సబ్ స్టేషన్ ముట్టడి

ప్రజాశక్తి - తాళ్లరేవు

రెండు రోజులుగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో కోరంగి పంచాయతీ పెద్ద బొడ్డు వెంకటయ్య పాలెం గ్రామస్తులు తాళ్ళంవు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించి ఆందోళనకు దిగారు. వీరికి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు మద్దతు తెలిపాడు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ రెండు రోజులుగా పెదబొడ్డు వెంకటాయపాలెం మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద నాలుగు కుళాయిల సెంటర్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పనిచేయక విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. దీంతో చిన్నారులు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి.శ్రీనివాస్, దుర్గాప్రసాద్, చిన్న, నాగరత్నం, రాఘవ, లక్ష్మి, పలువురు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

పెద్ద బొడ్డు వెంకటాయపాలెం గ్రామస్తులకు ఆందోళనకు మద్దతుగా నిలిచిన ఈశ్వరరావు

వరి సాగుపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - గండేపల్లి

వరి పంట సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి సూచించారు. మంగళవారం మండలానికి చెందిన యర్రంపాలెం గ్రామంలో వరి విత్తనాలు రాయితీపై రైతులకు వివరించారు. అనంతరం విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు చల్లే ముందు ప్రతి ఒక్కరూ మొలక శాతం, విత్తనశుద్ధి తప్పక పాటించాలని, విత్తన శుద్ధి కొరకు సూడోమోనాస్-8 గ్రాములు లేదా కార్బెండిజమ్ 3 గ్రాములు కెజీ విత్తనాలకు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల భాస్కరరావు, విఎఎ ఎస్.సుమిత, విహెచ్ఎ సాయికిరణ్, రైతులు పాల్గొన్నారు.

జీడీపీ 3 రైతులకు వివరిస్తున్న వ్యవసాయ అధికారి

ఫిజియోథెరపీని పరిశీలిస్తున్న ఎంఇఒ చౌదరి

ఫిజియోథెరపీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలో సమగ్ర శిక్షా ద్వారా నడపబడుతున్న భవిత కేంద్రంలో వికలాంగ బాలలకు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ కెఆర్‌కె.చౌదరి అన్నారు. మంగళవారం ఆయన భవిత కేంద్రాన్ని సందర్శించి ఈ కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని పరిశీలించారు. అనంతరం ఆయన బాలల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఈ కేంద్రంలో ప్రతి మంగళవారం ఉచితంగా నిర్వహించే ఫిజియోథెరపీ ఉత్తమ ఫలితాలు అందిస్తున్నందున తమ పిల్లలను రెగ్యులర్‌గా ఈ కేంద్రానికి తీసుకువెళ్లి ఫిజియోథెరపీ చేయించాలన్నారు. పెద్దాపురం మండల పరిధిలో గుర్తించిన శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం, దివ్యాంగ బాలలకు సంబంధించి ఉచితంగా అందిస్తున్న ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు బి.అపర్ణ, మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎంఎల్.శివజ్యోతి, సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మండల టాపర్ ఐశ్వర్యను అభినందిస్తున్న బాబి తదితరులు

మండల టాపర్ ఐశ్వర్యకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - తాళ్లరేవు

10వ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన బల్ల ఉషాఐశ్వర్యకు ప్రోత్సాహాన్ని అందించారు. తాళ్ళరేవు మండలం ఇంజరం ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఉషా ఐశ్వర్య 583 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఆమెను సామాజిక కార్యకర్త ధూళిపూడి వెంకటరమణ కృషితో ప్రోత్సాహం పథకంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సిఫార్స్‌లతో కాకినాడ కార్పొరేట్ కళాశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఐశ్వర్యను అభినందించి బ్యాగ్‌ను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి కోటయ్య, గుత్తుల వెంకటరమణ, దున్నా సుబ్రహ్మణ్యం, పితాని విష్ణు, దున్నా చంటి, శ్రీరాములు, ఉండ్రు చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ క్లినిక్‌లో తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని గుడివాడ గ్రామంలో ఉన్న విలేజ్ క్లినిక్‌ను మంగళవారం ఆర్‌సిహెచ్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్ఒ గిరిగణేష్, ఎంపిహెచ్ఒ గోపాలకృష్ణ, వెంకటేష్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం పర్యవేక్షణలో గర్భిణులకు, 5 సంవత్సరాలలోపు బాల, బాలికలకు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రకిరణ్, డాక్టర్ ఉషాప్రియదర్శిని, గుడివాడ సిహెచ్ఒ రాజీవ్, కాండ్రకోట వైద్య సిబ్బంది, సిహెచ్ఒలు, ఆశాలు పాల్గొన్నారు.

రికవరీని వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - గండేపల్లి

డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన రుణాలు రికవరీని వేగవంతం చేయాలని ఎపిఎం సన్యాసిరావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నెలవారి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘంలోనూ సిఐఎఫ్, స్త్రీ నిధి, ఉన్నతి వంటి సంబంధించిన రికవరీలు 100 శాతం ఉండాలని అన్నారు. ప్రతి గ్రామ సంఘం నుంచి పొదుపులు ఖచ్చితంగా వసూలు చేయాలన్నారు. ఎక్కడ కూడ రికవరీలు అవ్వకపోతే బృందాలుగా వెళ్లి రికవరి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ఇసి సభ్యులు, సిసిలు, మండల సమాఖ్య అకౌంటెంట్, విఒఎలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎం

పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఒ హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రధాన సమస్యలపై దృష్టి సారించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి బిఎస్ఎన్.మూర్తి, ఎఒ చందర్రావు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

జీడీపీ 2 పంచాయతీ కార్యదర్శి వివరిస్తున్న ఎంపిడిఒ

శతాబ్ది పార్కుకు పూర్వవైభవం: చినరాజప్ప

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పాండవుల మెట్టపై ఉన్న శతాబ్ది పార్కుకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం ఆయన పాండవుల మెట్టపై మూతపడిన శతాబ్ది పార్కును పరిశీలించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ పాలనలో పాండవుల మెట్టపై ఎంతో అహ్లాదకరంగా పార్కును తీర్చిదిద్దామని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం, ఆదివారం అధిక సంఖ్యలో పర్యాటకులతో ఈ పార్కు కళకళలాడేవన్నారు. అయితే ఈ పార్కును వైసిపి అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం చేయడంతోపాటు, పూర్తిగా మూసివేసిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ పార్కుతోపాటు పట్టణ పరిధిలో ఉన్న అన్ని పార్కులను అభివృద్ధి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, డిఇ ఇ.ఆదినారాయణ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, ఎఇ జీవప్రసాద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, తూతికరాజు, కొరిపూరి రాజు, నూనె రామారావు, బొడ్డు ఉదయ్‌శంకర్, సకురు ప్రసాద్, మేడిది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిన్నరాజప్ప

జనసేన అధ్యక్షుడుని కలిసిన ఉపాధి సిబ్బంది

ప్రజాశక్తి - పెద్దాపురం

జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామిని పెద్దాపురం మండల గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో వారు ఆయనను కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఎపిఒ బి.రాజబాబు, జెఇ డి.సుధీర్, సిఒ కె.వీరబాబు, టెక్నికల్ అసిస్టెంట్స్ కె.దుర్గాప్రసాద్, వై.బాపూజీ, ఎం.సత్తిరాజు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనసేన బాబుని కలిసిన ఉపాధి సిబ్బంది

భూములు కౌలు హక్కు బహిరంగ వేలం ప్రకటన - 2

Dr.BR.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తములైయున్న లొల్ల మరియు ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, కాల్దరి గ్రామాలలో గల ఈ క్రింది సర్వే నెంబర్లలో గల య 8.04 సెంట్లు భూములకు ఈ క్రింది వివరించిన విధముగా కౌలు హక్కుల కొరకు 3 **సంవత్సరముల కాలపరిమితికి** 2024-25 నుండి 2026-27 వరకు **గాను** దేవదాయ శాఖ అధికారుల సమక్షమున ఆంధ్రప్రదేశ్ హిందూ దేవదాయ ధర్మదాయ చట్టం లోని Sec 82(1) ప్రకారం G.O.Ms.No.379, Dt.11/03/2003 మరియు సవరించిన G.O.Ms.No.425, Dt.09/11/2015 లోని నిభందనల మేరకు దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఆమోదము మేరకు బహిరంగ వేలం నిర్వహించబడును.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం - వాడపల్లి

వ	భూమి ఉన్న గ్రామం ప్రదేశం	రి.స.నెం	విస్తీర్ణం (యు.)	ధరావత్తు	సాల్వెన్సీ	వేలం నిర్వహించు తేది / పాట జరుగు ప్రదేశం
1	లొల్ల Dr.BR.అంబేడ్కర్ కోనసీమ జిల్లా	101/2	0.68 సెంట్లు	రూ.10,000/-	2,00,000/-	ది:26/06/2024 లొల్ల పంచాయతీ కార్యాలయం లేదా గ్రామ సచివాలయం వద్ద 11.00 గంటలకు
2	కాల్దరి ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా	414	7.36 సెంట్లు	రూ.50,000/-	5,00,000/-	ది:27/06/2024 కాల్దరి పంచాయతీ కార్యాలయం లేదా గ్రామ సచివాలయం వద్ద 11.00 గంటలకు
	మొత్తం		8.04 సెంట్లు			

Dr.BR.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తములైయున్న చొప్పెల్ల గ్రామంలో గల ఈ క్రింది సర్వే నెంబరులో గల య 2.37 సెంట్లు భూములకు ఈ క్రింది వివరించిన విధముగా కౌలు హక్కుల కొరకు 3 **సంవత్సరముల కాలపరిమితికి** 2024-25 నుండి 2026-27 వరకు **గాను** దేవదాయ శాఖ అధికారుల సమక్షమున ఆంధ్రప్రదేశ్ హిందూ దేవదాయ ధర్మదాయ చట్టం లోని Sec 82(1) ప్రకారం G.O.Ms.No.379, Dt.11/03/2003 మరియు సవరించిన G.O.Ms.No.425, Dt.09/11/2015 లోని నిభందనల మేరకు దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఆమోదము మేరకు బహిరంగ వేలం నిర్వహించబడును.

శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం - వాడపల్లి

వ	భూమి ఉన్న గ్రామం ప్రదేశం	రి.స.నెం	విస్తీర్ణం (యు.)	ధరావత్తు	సాల్వెన్సీ	వేలం నిర్వహించు తేది / పాట జరుగు ప్రదేశం
1	చొప్పెల్ల Dr.BR.అంబేడ్కర్ కోనసీమ జిల్లా	190/4	2.37 సెంట్లు	రూ.25,000/-	2,00,000/-	ది:26/06/2024 చొప్పెల్ల పంచాయతీ కార్యాలయం లేదా గ్రామ సచివాలయం వద్ద మధ్యాహ్నం 2.00 గంటలకు
	మొత్తం		2.37 సెంట్లు			

షరతులు:

1) ఈ బహిరంగ వేలం దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి బహిరంగ వేలం నిర్వహించబడును.
2) సంస్థకు బకాయి ఉన్న వారు గాని, ఇతరత్రా లావాదేవీలు ఉన్న వారు గాని పాటలో పాల్గొనుటకు అనర్హులు.
3) పాటలో పాల్గొను వారు పై పట్టికలో తెలిపిన ప్రకారం ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాటలో పాల్గొనదలచిన వారు భూమి హెచ్చు తగ్గులను ముందుగా చూచుకొని హిందువులు మాత్రమే పాటలో పాల్గొనవలెను. హెచ్చు పాట దారులు 1 సంవత్సరం శిస్తు ముందుగా చెల్లించు నిర్ణయం. పాటలో పాల్గొను వారు సాల్వెన్సీ సర్టిఫికేట్ ఏదైన జాతీయ బ్యాంక్ నుండి పొంది జతపర్చవలెను.
4) ఏకారణము చేతనైనా పాట నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు. మిగిలిన వివరములు షరతులను దేవస్థానం కార్యాలయము పని చేయు వేళలలో తెలుసుకోవచ్చును.

Sri Bh.V.S.N.Kishore Kumar
Deputy Commissioner & Executive Officer

స్థలం : వాడపల్లి
తేది:11/06/2024

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం మోటారు యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ కమ్ 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జివారి కోర్టులో
MVOP No. 37/2023

Between
Tantati Apparao
S/o Appa Rao, Age 58 Years
Employee, R/o Ambedkar Street,
Nava Kandarada Village
Pithapuram Mandal, Kakinada Dist ...**Petitioner**
And
Kadali Vinesh and 2 other ... **Respondents**
2nd Respondent:
Smt Chode Hemalavathi
W/o Ramakrishna
Age Not Know, Owner of Car
Bearing No.: AP39 AY 8732
R/o. Qr No.D2/169, Reseve Police Line
Bhanugudi Junction, Kakinada

పై నెంబరు MVOPలో 2వ రెస్పాండెంటునకు పిటీషనరు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ 2వ రెస్పాండెంటు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపివేయుచున్నారు. కావున కోర్టు వారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ది. 19-6-2024వ తేదీ ఉదయం గం.10.30 ని॥లకు ఈ కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలు ఏవైనా ఉన్న యెడల స్వయంగా గానీ, అడ్వకేట్‌గారి ద్వారా గానీ తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

పిఠాపురం 18-6-2024
పిల్లా రాజు
అడ్వకేట్, పిఠాపురం
సెల్‌నెం. 98668 57216

పబ్లిక్ నోటీసు

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం విద్యుత్ కాలనీ, డోర్ నెంబర్ 82-5-5 కాపురస్తులు **శ్రీ మీసాల శివ రామప్రసాద్,** S/o. **లేటు నరసింహారావు గారు** ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు **ది. 14-5-2024వ తేదీన** మా క్లయింట్ విశాఖపట్నం వెళ్ళు నిమిత్తం రాజమహేంద్రవరం ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపమున బండి మీద బ్లూ కలర్ బ్యాగ్ జారవిడుచుకున్నారు. మా క్లయింట్ ఎంత వెతికిన బ్యాగ్ కనపడలేదు. సదరు బ్యాగ్ నందు మా క్లయింట్‌కు చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు కొటక్ మహీంద్ర బ్యాంక్‌కు చెందిన చెక్ బుక్స్ కలవు. సదరు **బ్యాంక్ ఆఫ్ బరోడా చెక్ బుక్ సీరియల్ నెంబర్ 05082 00001 000015...** (**15** Cheques, 2018) & **కోటక్ మహీంద్రా బ్యాంక్ చెక్ బుక్ & స్టేట్‌మెంట్‌లు** కలవు. విలువైన డాక్యుమెంట్స్ మరియు ఇతర అవసరమైన పేపర్స్ వున్నాయి. ఈ విషయమై ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ ఇచ్చినాము. కావున సదరు Cheque బుక్‌లు ఎవరికైనను దొరికిన యెడల మాకు అప్పగించవలెను. లేని యెడల ఎవరైనను దుర్వినియోగము చేసి Cheque లను ఉపయోగించిన వారిపై తగు చర్య తీసుకోబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

టి.వి.వి.రమేష్‌బాబు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
ది.18-6-24 సెల్: 9652458888

PUBLICATION

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Amalapuram
ARB E.P. No. 262 of 2021 in **ARC No. 175 of 2018**

Between:
M/s. Shriram City Union Finance Ltd., Razole Branch, rep. by its Regional Manager cum GPA Sri D.Ram Mohan ***...D.Hr***
Vs
Kadali Suryanarayana & anr ***...J.Drs***

1st J.Dr: Kadali Suryanarayana, S/o. Venkata Reddy, D.No. 2-67/C, Near Gubbal Aadeyya Shop, Ponnamanda, Razole Mandal.

The above named D.Hr company has instituted the above E.P against you, and the same stands posted **to 28-06-2024 at 10.30 A.M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By the orders of the Hon'ble Court//

D.V.V.S.MURTHY
Amalapuram Advocate, Amalapuram
Dt: 13-06-2024 Cell: 9848344577

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం Ist అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
M.C. No. 34/2023

Between:
తాడిపర్తి రేణుకారాణి & 2 Others ***...Petitioners***
Vs
తాడిపర్తి నాగమోహన్ ***...Respondent***

To:
తాడిపర్తి నాగమోహన్, S/o. తాడిపర్తి సత్యనారాయణ, డో.నెం. 5-199, R/o. రాఘవేంద్ర నగర్, సాయిరామ్ వీధి దగ్గర, బొమ్మూరు, రాజమండ్రి రూరల్ మండలం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తూర్పుగోదావరి జిల్లా - 533 125 (ఎ.పి.)

పై నెంబరు M.C. 34/2023 కేసులో I అడిషనల్ జూనియర్ జడ్జి కోర్టు వారు మీకు సమన్లు జారీ చేసి మిమ్ములను కోర్టుకు హాజరు కావాలని ఆదేశించినప్పటికి (అనేక పర్యాయములు) సదరు సమన్లు మీరు తీసుకోనందు వలన గౌరవ కోర్టు వారు ప్రత్యామ్నాయంగా ఈ పేపరు ప్రకటన ద్వారా (ప్రజాశక్తి) ది. 03-5-2024 తేదీన ఆదేశించినారు. అందువలన మీకు తెలుపునది ఏమనగా పై నెంబరు మనమర్తి కేసు ది. 05-07-2024వ తేదీకి వాయిదా ఉన్నది. అనగా ఆరోజున **ది. 05-07-2024తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైన తెలిపిన గౌరవ కోర్టు వారి ముందు తప్పనిసరిగా హాజరు కావలెను. అవిధంగా హాజరు కాని యెడల గౌరవ కోర్టు వారు మిమ్మల్ని ఎక్స్‌పార్టీ చేసి మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరని యిందుమూలముగా మీకు తెలియపర్చడమైనది.

M.GOPALA RAO
Tadepalligudem Advocate, Tadepalligudem
Dt: 18-06-2024 Cell: 9490648497

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 85 of 2023

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) Rajahmundry Branch, Rep. by its Foreman/ Manager ***...Disputant***
AND
K.Neelayya & Others ***...Opponents***

Opp-3: Karangi Padma Rao, S/o. K.Veerraju, Hindu, aged 57 years, Service, P.H.Worker, D.No. 45-11-16/3, Reeli Veedhi, Thadithota, Rajahmundry.
Opp-4: Bhagavathula Naga Indu Bhushana Pavan Kumar, S/o. B.Krishna Brahmendra Swamy, Hindu, aged 41 years, D.No. 15-11-6/6, Boat Office Street, Ayyappa Sastri School, Dowleswaram, E.G.Dt.,

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 2,98,882/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్స్ 3 మరియు 4 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 06-07-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 86 of 2023

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) Rajahmundry Branch, Rep. by its Foreman/ Manager ***...Disputant***
AND
B.Bhaskara Rao & Others ***...Opponents***

Opp-5: Bandaru Sarath Kumar, S/o. B.Bhaskara Rao, Hindu, aged 42 years, D.No. 16-984, Old Bank Colony, Kothapeta, E.G.Dist.,

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 1,03,447/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్-5 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 06-07-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 83 of 2023

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) Rajahmundry Branch, Rep. by its Foreman/ Manager ***...Disputant***
AND
D.L.Narasimha Rao & Others ***...Opponents***

Opp-2: Korlapati Seshagiri Rao, S/o. K.Venkata Rao, Hindu, aged 58 years, Business, D.No. 3-38/4, Sivalayam Street, Gowripartnam, Devarapalli Mandal, W.G.Dist.,
Opp-3: Maddipati Srinivasa Rao, S/o. M.Lakshmipathi Rao, Hindu, aged 56 years, Business, F-401, Moon Light Apartments, Lawyers Layout, Model Colony, Rajahmundry.

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 11,59,685/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్స్ 2 మరియు 3 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 06-07-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 87 of 2023

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) Rajahmundry Branch, Rep. by its Foreman/ Manager ***...Disputant***
AND
S.Sivarama Krishna Murthy & Others ***...Opponents***

Opp-2: Nallamsetti Veera Shankara Rao, S/o. N.Ramudu, Hindu, aged 47 years, Asst. Manager (Operations), Surabhi Security Services, Mallam, E.G.Dt - 533433.

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 74,495/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్-2 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 06-07-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 81 of 2023

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) Rajahmundry Branch, Rep. by its Foreman/ Manager ***...Disputant***
AND
G.Suryanarayana & Others ***...Opponents***

Opp-4: Gubbala Sriram, S/o. G.Ramakrishna, Hindu, aged 29 years, Business, D.No 1-193, Kothalanka, Apanaramuni Lanka, Sakhinetipalli Mandal, Ambedkar Konaseema Dist - 533252.
Opp-6: Pati Rama Krishna, S/o. P.Ramarao, Hindu, aged 42 years, Business, D.No. 5-162, Pativari Puntha, Appanaramuni Lanka, Sakhinetipalli Mandal, Ambedkar Konaseema Dist - 533252.

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 32,08,600/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్స్ 4 మరియు 6 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 06-07-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 13 of 2023

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) Rajahmundry Branch, Rep. by its Foreman/ Manager ***...Disputant***
AND
M.Vikas Varma & Others ***...Opponents***

Opp-2: Kollipara Krishna Kishore, S/o. K.Nagaish, Hindu, aged 44 years, New Building, Business, Near Balaji Convent, Mummidivaram, E.G.Dt.,
Opp-4: Mudunuri Satyanarayana Raju, S/o. M.Rama Murthy Raju, Hindu, aged 56 years, Business (New House), Behind Govt. Hospital, T.Kothapalli, I.Polavaram (M), E.G.Dt.
Opp-5: Pilla Venkata Mangapathi, S/o. P.Sesha Rao, Hindu, aged 38 years, Business, D.No. 6-165/2, Rajaka Street, Mummidivaram, E.G.Dt.,
Opp-6: Kollipara Veera Venkata Vara Lakshmi, W/o. K.Krishna Kishore, Hindu, aged 41 years, New Building, New Balaji Convent, Mummidivaram, E.G.Dt.,
Opp-7: Mudunuri Durga, W/o. M.Satyanarayana Raju, Hindu, aged 52 years, House wife (New House), Behind Govt. Hospital, T.Kothapalli, I.Polavaram Mandal, E.G.Dist.,

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 8,92,688/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్స్ 2, 4, 5, 6 మరియు 7 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 06-07-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

DEPUTY REGISTRAR OF CHITS
Kakinada